**Andhra Jyothi**

# ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఖాళీలు

హైదరాబాద్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ యువతకు సమాచార, పౌర సంబంధాల కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 29 లోపు www.airmenselection.gov.in వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇంటర్ ఎంపీసీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించినవారు దరఖాస్తుకు అర్హులన్నారు. ఫిబ్రవరి 2017న అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఈ నెల 3న ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో, ఆగస్టు 20న పలు పత్రికల్లో వచ్చిన ప్రకటన చూడాలని సూచించారు. దరఖాస్తులకు సర్టిఫికెట్లు జతచేసి అక్టోబర్ 13 లోగా పంపించాలన్నారు.